## నాందేడ్ - తిరుపతి కి నూతన ట్రైన్ వయా గిద్దలూరు మీదుగా



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 28**

గిద్దలూరు మార్కాపురం మీదుగా తిరుపతి ప్రత్యేక ట్రైన్ ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. జులై నెల 4,11,18, 25 తేదీల్లో నాందేడ్ నుంచి ప్రారంభమై నిజామాబాద్, నడికుడి, వినుకొండ, మార్కాపురం,గిద్దలూరు నంద్యాల, కడప మీదుగా తిరుపతి చేరుకుంటుందన్నారు. నాందేడ్లో 16:30 గంటలకు బయలుదేరి మార్కాపురం మరుసటి రోజు ఉదయం 3:00 గంటలకు గిద్దలూరు కు 3. 59 కి చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు.

పెన్ పవర్
ప్రకాశం

# పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు వరిస్తాయి

**:ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**
**:లింగసముద్రం మండల టిడిపి అధ్యక్షుడిగా గురునాథం**
**:పట్టణ పార్టీ అధ్యక్షుడుగా తిరిగి దామా మల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక**
**:నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా కల్లూరి శైలజ ఎంపిక**
**:పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా ముచ్చు లక్ష్మీరాజ్యం ఎంపిక**
**:పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణం పరిశీలకుల సమక్షంలో ఏర్పాటు**













**కందుకూరు పెన్ పవర్, జూన్ 28**

తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు వరిస్తాయని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా పట్టిన ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంస్థాగత కమిటీల ఏర్పాటు కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి పరిశీలకులుగా కుసుమ కుమారి మోపాడు రిజర్వాయర్ చైర్మన్ పరిశీలిలకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం మరియు నా గెలుపు కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీలో క్రియాశీలకంగా బాధ్యతలు పోషిస్తూ ప్రతిపక్షంలో ఆటుపోట్లు ఎదుర్కొన్న వారికి పదవులు వాటంతట అవే వస్తాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడ్డ అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తామని, పార్టీ నాయకులకు కార్యకర్తలు అందరూ కలిసి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. లింగసముద్రం మండల అధ్యక్షుడుగా సామాజిక సమీకరణలో భాగంగా ఎస్సీ వర్గానికి చెందిన నాయకులు వారికి అవకాశం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.

లింగసముద్రం మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా కొంతమంది పోటీపడగా పూరిమిట్ల గురునాథం ను మండల పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్ణయంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అలాగే కందుకూరు పట్టణ పార్టీ నుంచి గత అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావును కొనసాగించాలని పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమోదించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా కల్లూరి శైలజాను, పట్టణ మహిళా అధ్యక్షురాలుగా ముచ్చు లక్ష్మీ రాజ్యం ను నియోజకవర్గ మహిళ పార్టీ నేతలు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పూరిమిట్ల గురునాథం, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పట్టణ మహిళ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కమిటీల ఎన్నిక పరిశీలకులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత నిర్మాణం పార్టీ కమిటీలు ఒక పద్ధతి ప్రకారం అందరూ నిర్ణయం మేరకు మాత్రమే జరుగుతాయని కమిటీల పరిశీలకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన మండల అధ్యక్షులు, నియోజకవర్గ, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి నియోజకవర్గ పరిశీలకులు కే కుసుమ కుమారికి పామూరు మండలం మోపాడు రిజర్వాయర్ అధ్యక్షులు చుండి కొండయ్య కి తమ ఎంపిక సహకరించిన మండల పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తమపై నమ్మకంతో ఈ పార్టీ పదవులకు ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి యువ నాయకులు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన పార్టీ నేతలు తెలియజేశారు.

## గిద్దలూరు అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయించండి

**గిద్దలూరు లో సగిలేరు వాగుకు రిటైనింగ్ వాల్ , చెక్ డ్యాంల నిర్మాణం**
**కంభం చెరువు మరమ్మతులు**
**కాలువల్లో పూడిక తీత**
**పాపినేనిపల్లి-కంభం రోడ్ డబ్లింగ్ చేయుట**
**ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలిసి వినతులు సమర్పించినశాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 28**


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని శనివారంనాడు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందజేసి తగినన్ని నిధులు మాంజూరు చేయాలని కోరారు ఇందులో ప్రధానంగా గిద్దలూరు పట్టణం ప్రజల దుఃఖ దాయినిగా మారిన సగిలేరు వాగుపై రిటైనింగ్ వాల్, చెక్ డ్యామ్ నిర్మాణం, చేయించాల్సిన ఆవశ్యకతను సి ఎమ్ కు వివరించారు అట్లే కంభం చెరువు ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తూ మరమ్మత్తులు, చెరువు ప్రధాన కాలువల ను పూడికతీసి శుభ్రం చేసి ఆయకట్టుకు సక్రమంగా నీరు అందించేందుకు నిధుల మంజూరును కోరారు. సాగునీటి సమస్యలు తీరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, నియోజకవర్గంలో పామాయిల్ తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు సబ్సిడీ మంజూరు చేయాలని, కొనపల్లె నుండి బెస్తవారిపేట, పాపినేనిపల్లి నుండి కంభం వరకు లింక్ రోడ్లను డబ్లింగ్ చేయడం కోసం నిధుల కేటాయింపు అవసరమని సీఎం కు వివరించారు. ఇక గిద్దలూరు నగర పంచాయతీలో నగరవనం ఏర్పాటు, కొమరోలు ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయడం వంటి అభివృద్ధి అంశాలపై కూడా సీఎం దృష్టికి అశోక్ రెడ్డి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే వీటిపై చొరవ తీసుకొని తగిన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చినాట్లు అశోక్ రెడ్డి తెలిపారు


## అంధకారంలో కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధి

**గత రెండు రోజులుగా వెలగని వీధి దీపాలు**
**ఇబ్బందులు పడుతున్న పాదచారులు.**

కొమరోలు పెన్ పవర్ జూన్ 28

కొమరోలు పట్టణం లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధి గత రెండు రోజులుగా అంధకారంలో ఉంటున్నది. దీనితో ఆ వీధిలో రాకపోకలు సాగిస్తున్న పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ అండ్ బి ప్రధాన రోడ్డు నుంచి ఇస్లాంపేటలోని గుట్ట వరకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధిలో ఏర్పాటుచేసిన వీధి దీపాలు గత రెండు రోజులుగా వెలగడం లేదు. సదరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధి రోడ్డుపై పలు వీధుల ప్రజలతో పాటు సరివిరెడ్డిపల్లి గ్రామానికి రాకపోకలు సాగించే ప్రజలు అర్ధరాత్రి వరకు కూడా ఆ వీధి రోడ్డుపై ప్రయాణిస్తూ ఉంటారు. కావున వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టి అంధకారం నుంచి ప్రజలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.





# మాది సంక్షేమం... జగన్ ది అరాచకం





**పొదిలి, పెన్ పవర్, జూన్ 28**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి కృషి చేస్తుంటే, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అరాచకాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామ శివారులో శనివారం నాడు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సన్నిధిలో 50 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును మంత్రి వీరాంజనేయ స్వామి లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వర్తిస్తుండటం జరుగుతుందన్నారు అయితే గత ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీకి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పినప్పటికీ, వారిలో మార్పు రాకపోవడం విచారకరమన్నారు ప్రతిపక్ష నాయకునిగా జగన్ ప్రభుత్వం చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అండగా ఉండాల్సింది పోయి అరాచ కాలా ద్వారా రాష్ట్రాన్ని ఇబ్బందులకు గురి చేయిస్తుండటం మంచి పద్ధతి కాదన్నారు ఇటీవల పొదిలిలో జగన్ పర్యటన పేరుతో సాగించిన దౌర్జన్యకాండను ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఉదాహరించారు చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వ హయాంలో జగన్ ఆటలు సాగవని, అరాచకాలకు ఉక్కు పాదంతో అణిచివేస్తామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 28:**

బేస్తవారిపేటలో జరిగిన స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం సిహెచ్ కోటారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోవు మూడు సంవత్సరాలు కార్యవర్గము ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఎన్నికల అధికారి జి రవీంద్రనాథరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి సహాయ ఎన్నికల అధికారిగా ఎం ఏ రంగయ్య, పరిశీలకులు ఎస్ విశ్వరూపచారి, ఉపాధ్యక్షులు హాజరైనారు. సమావేశం నందు ఎన్నికల నిర్వహణ జరపగా సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గము ఎన్నుకున్నారు. అధ్యక్షుడు సిహెచ్ కోటారెడ్డి, ఉపాధ్యక్షులు వీరనారాయణ, ప్రసాదరావు జనరల్ సెక్రెటరీ గా కే సిహెచ్ వెంకట్రామయ్య, ట్రెజరర్ గా నంది రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రాచర్ల వాసి గిద్దలూరులో ఆత్మహత్య

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 28**



గిద్దలూరు పట్టణం, నల్లబండ బజారు సమీపం లోని కొండపై రాచర్ల మండలం, పుల్లలచెరువు గ్రామానికి చెందిన నల్లబోతుల రంగయ్య(65) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం వెలుగు చూసింది. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని తెలుస్తుంది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఖాజాబీ మృతి బాధాకరం కదిరి పార్థసారథి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 28**

శీలంవారిపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ మృతి బాధాకరమని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ %ఇ% కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. శనివారం ఖాజాబీ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్థసారథి ఖాజాబీ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుమారులు షేక్ నాయబ్ రసూల్, షేక్ పాదుషా,ఖాజావలి,సత్తార్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్,మౌలాలి, ఉప సర్పంచ్ టి బాబురావు, మాజీ ఎంపిటిసి యం కాశిరెడ్డి, ఇ మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే శానిటేషన్ కార్మికుల సమ్మె నోటీస్1

**వైగిద్దలూరు పెన్ పవర్ జూన్ 28**

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 9న దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని గిద్దలూరు ఎంఈఓ కార్యాలయం ఎమ్ ఈ ఓ సమ్మె నోటీసు ను శనివారం నాడు సమర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె సమీరా, ఎం మేరీ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ శానిటేషన్ వర్కర్స్ కి కనీస వేతనం అమలు చేయాలని, ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని, వేసవిలో స్కూల్ సెలవు రోజుల్లో పూర్తిస్థాయి జీతం చెల్లించాలని, శానిటేషన్ వర్కర్స్ పై రాజకీయ తొలగింపులు ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించాలని నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9వ తేదీన గిద్దలూరు మండలం లో ఉన్న అన్ని పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ సమ్మె చేస్తున్నామని సమ్మె నోటీసు ఎమ్ ఈవో సమర్పించారుకు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లీశ్వరి పీరాంబి వై రాధ ఎస్.కె మౌలాబి తదితరులు పాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 28**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సి.యస్.పురం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఏపీటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జె.యస్.ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ గార్ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంఘబద్ధంగా ఉండటం ద్వారానే తమ హక్కులను రక్షించుకోవచ్చని తెలిపారు. ఏపీటీఎఫ్ వేదికగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం విద్యారంగాభివృద్ధి కోసం చేపట్టిన ఉద్యమాలు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన పొందుతున్నాయని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయడం, విద్యా రంగ పరిరక్షణ ఏపీటిఎఫ్ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పాఠశాలల్లో ఉపాధ్యాయులు పాల్గొని సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని మరింత బలోపేతం చేసి సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు మండల స్థాయి ఏపీటీఎఫ్ కమిటీ నిర్వాహకుల సమర్పణలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ సమస్యల పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ ఎంతగానో కృషి చేసిందని, ఏపీటీఎఫ్ పట్ల నమ్మకాన్ని వ్యక్తపరుస్తూ ఉపాధ్యాయ సంఘ ఐక్యతకు ప్రతిరూపంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ సుబ్బారావు, జి రామక్రిష్ణ, చంద్ర శేఖర్, బత్తుల రవీంద్ర, అడియారం సాయి కుమార్, జి పుల్లయ్య, మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

### మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 28**

రైతులకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు శనివారం నాడు ఆయన పొదిలిలోని ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు అలాగే ఆయా షాపుల నుండి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం లేబరేటరీ కి పంపించారు ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకే ఫెర్టిలైజర్స్ దుకాణదారులు వ్యాపారాలు నిర్వహించాల్సి ఉందన్నారు అందుకు అతిక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు రైతులు కొనుగోలు చేసే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు సంబంధించి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని ఆయన సూచించారు అలాగే ప్రతి ఫెర్టిలైజర్స్ షాపులలో విధిగా స్టాక్ బోర్డు, ధరల పట్టికలను రైతులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆదేశించారు రైతు లకు ఫెర్టిలైజర్స్ షాపుల యజమానుల నుండి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, ఊరుకునేదే లేదని వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## సిపిఐ రాష్ట్ర మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

## సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 28**

సిపిఐ (భారత కమ్యూనిస్టు పార్టీ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్దమస్తాన్ పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా చంద్రశేఖరాపురం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం సమీపంలో సిపిఐ రాష్ట్ర మహాసభల కర్ర పత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు కార్మిక రైతు మధ్యతరగతి సమస్యలపై దృష్టి సారిస్తాయని తెలిపారు భారతదేశంలో కార్మికులు రైతులు శ్రామిక వర్గాల హక్కుల కోసం అనేక ఉద్యమాలకు నేతృత్వం వహించిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, దేశంలో భారత కమ్యూనిస్టుపార్టీ ఏర్పడి నేటికి 100 సంవత్సరాలు పూర్తిఐన సందర్భంలో సమాజంలో సామాజిక ఆర్థిక సమానత్వం కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి కార్మికులు,కర్షకులు రైతుల హక్కుల కోసం పోరాడి విజయం సాధించి జమీందారీవ్యవస్థరద్దు, భూపంపిణీ, పంటలకు గరిష్ట మద్దతు ధరల కోసం, సాగునీటి ప్రాజెక్టులు, ఎరువులు, విత్తనాల ధరలు తగ్గించేలా అనేక ఆందోళనలు చేసి ప్రభుత్వం దృష్టి ఆకర్షించిందన్నారు. సిపిఐ పార్టీ అధికారం లేకపోయినప్పటికి అప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీ సిద్ధాంతాలను తూచాతప్పకుండా పేదల కొరకు, కార్మిక కర్షక రైతుల ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అలుపెరగని ఉద్యమాలు పోరాటాలు చేసిందని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ 100 సవత్సరాల నుండి నమ్మిన సిద్ధాంతాల కొరకు దేశంలో ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చిన ఒక కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమే పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు ఉద్యమాలు చేస్తుందని మండలంలోని మేధావి వర్గం, రైతులు, ఉద్యోగులు, ప్రజలు సహృదయతో పార్టీకి నిధి విరాళాలు ఇచ్చి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జాయింట్ కార్యదర్శులు జి నరసింహులు, యస్ కె వై మౌలాలి, యస్ రమేష్, గోవింద్, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం గట్టి కృషి

### రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జూన్ 28**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి గట్టి కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి చెప్పారు శనివారం నాడు మర్రిపూడి మండలం కూచిపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి పాఠశాలలో సౌకర్యాలతో పాటు బోధన తీరును పరిశీలించారు అలాగే విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పు లకు స్వీకారం చుట్టారని చెప్పారు అందులో భాగంగానే ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నప్పటికీ అందరికీ తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది అన్నారు గత వైసిపి ప్రభుత్వం హయాంలో నాడు నేడు పేరుతో ప్రభుత్వ నిధులను దోచుకోవడమే తప్ప, విద్యార్థులకు చేసిన మేలేమీ లేదని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శించారు రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెర్ల మోటు సమీపంలోని వాసవి పెట్రోల్ బంకును తనిఖీ చేసిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి

## కార్యాలయంలో రికార్డులు తనిఖీ -పెట్రోల్ ,డీజిల్ నాణ్యత కొలతలను, ధరలను, పరిశీలించిన తాసిల్దార్.

**కొమరోలు పెన్ పవర్ జూన్ 28**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు సమీపంలోని వాసవి (హెచ్పి) పెట్రోల్ బంకును శనివారం కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి ప్రతి నెల చివరి వారంలో పెట్రోల్ బంకులు ,చౌక ధరల దుకాణాలు, గ్యాస్ ఏజెన్సీలు, మినరల్ వాటర్ ప్లాంట్ లు తదితరు వాటిని తనిఖీ చేసి నివేదికను జిల్లా కలెక్టర్కు పంపిస్తున్నారు .అందులో భాగంగా ఈ నెల 28వ తేదీ శనివారం తాసిల్దార్ భాగ్యలక్ష్మి తాటిచెర్ల మోటు సమీపంలోని వాసవి పెట్రోల్ బంకును ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆమె పెట్రోల్ బంకు సంబంధించిన కార్యాలయంలోని రికార్డులను, కంప్యూటర్ను తనిఖీ చేశారు. అనంతరం పెట్రోల్ బంకు నుండి వినియోగదారులకు పంపిణీ చేస్తున్న పెట్రోల్ నాణ్యత, ధరలను పరిశీలించారు .పెట్రోల్ కొలతలను పరిశీలించేందుకు ప్రత్యేకంగా కొలమానికలో పెట్రోల్ నింపి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ



సందర్భంగా పెట్రోల్ కొరకు వచ్చిన వాహనదారులతో పెట్రోల్ బంకు నిర్వహణ ,సిబ్బంది ప్రవర్తన, సౌకర్యాలు, ధరలు కొలతలు తదితరు వాటిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పెట్రోల్ బంకు నిర్వహించాలని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించినా,అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎడల పెట్రోల్ బంకు



నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ హెచ్చరించారు. కొలతలు, నాణ్యత ,ధరలలో ఎలాంటి వ్యత్యాసాలు గుర్తించిన యెడల వెంటనే తమకు తెలియజేయాలని ఆమె వాహనదారులకు సూచించారు .ఆ కార్యక్రమంలో తాటిచెర్ల వీఆర్వో ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో వ్యక్తి మృతదేహం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 28**

టంగుటూరు మండలం వల్లూరు వద్ద జాతీయ రహదారి సమీపంలో గల పొలాల్లో గుర్తుతెలియని కుళ్ళిపోయిన మగ వ్యక్తి మృతి దేహం ఉన్నట్లు శనివారం టంగుటూరు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించగా అతని వయస్సు 35 నుండి 50 సంవత్సరాలు మధ్య ఉండవచ్చని, ఆ వ్యక్తి శరీరంపై బ్రౌన్ రంగుగలిగిన చొక్కా ధరించి నలుపు రంగు ప్యాంట్ వేసుకొని ఉన్నట్లు టంగుటూరి ఎస్ఐ తెలిపారు. అతని షర్ట్ కాలర్ పై కమల్ టైలర్స్ లేడీస్ అండ్ జెంట్స్ ఒంగోలు అనే లేబుల్ కలిగి ఉందన్నారు. ఆ వ్యక్తి మృతి చెంది సుమారు 15 నుండి 20 రోజులు అయి ఉండొచ్చని శరీరం మొత్తం కుళ్ళిపోయి పొలంలో చనిపోయి బోర్లా పడి ఉన్నట్లు తెలిపారు. సదరు వ్యక్తిని గుర్తుపట్టినట్లయితే టంగుటూరి ఎస్సై ఫోన్ నెంబర్ 91211 02137 కు తెలియజేయాలని కోరారు.

# మాకుమ్మడిగా సెలవు దరఖాస్తు చేసుకున్న పంచాయితీ కార్యదర్శులు



**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 28**

పంచాయతీరాజ్ శాఖలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల పని భారం తట్టుకోలేక సామూహిక సెలవులు పెట్టినట్లు కొనకనమిట్ల పంచాయితీ కార్యదర్శులు తెలిపారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఎంపీడీవో ఈశ్వరమ్మకు పంచాయతీ కార్యదర్శులు శనివారం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని కలిసి పని ఒత్తిడిపై పూర్తి స్థాయిలో వివరణ ఇచ్చి తమ బాధ్యతల్లో కొంత మేర ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలియచేసారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగ భారం రోజు రోజుకి పెరుగుతుండడంతో మానసిక ఒత్తిడికి లోనవుతున్నామన్నారు.

# పోలీస్ శాఖకు ఆధునిక డ్రోన్ బహూకరణ

**తాళ్లూరు పోలీస్ స్టేషన్‌కు అందజేత**




**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 28**

ప్రకాశం జిల్లా పరిధిలో లా ఆర్డర్ నిర్వహణ, నేరాలు నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల నిమిత్తం తాళ్లూరు మండలం, విఠలాపురం కాలనీ చెందిన మారం అనంతరెడ్డి, వైకుంఠ రామాలయం దేవాలయ కమిటీ వారు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అత్యాధునిక సాంకేతికత కూడిన డిజెఐ ఎయిర్3ఎస్ డ్రోన్ కెమెరాను జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ కు అందజేశారు. పోలీస్ శాఖ పట్ల సామాజిక బాధ్యత, సేవా దృక్పథాన్ని చూపుతూ, డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ బహుకరించబడిన డ్రోన్ ను తాళ్లూరు పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందజేశారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడులు ?

**తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు.**

**బాలికను వైద్య పరీక్షలకు తరలింపు. -కేసు దర్యాప్తు చేస్తున్న మార్కాపురం డిఎస్పి నాగరాజు.**

**వివరాలు వెల్లడించిన కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు.**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 28**

తమ 11 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడులు జరిగాయి అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తూ మైనర్ బాలిక తల్లి కలపాటి స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తెలిపారు. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల మేరకు గిద్దలూరు కు చెందిన కలపాటి స్రవంతి కూతురు(11) ఇంటి నుంచి ఈనెల 26వ తేదీ కుమారి అనే మహిళతో వెళ్ళిపోయి కనిపించలేదని, ఆ మేరకు అదృశ్యమైన తన కూతురి కోసం స్రవంతి గాలింపు చేపట్టింది. అయితే కొమరోలు మండలం తాటిచెర్ల మోటులో హోటల్ ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తున్న కడప జిల్లా కలసపాడు మండలం చెన్నుపల్లి గ్రామానికి చెందిన కానే చంద్రశేఖర్ అనే వ్యక్తి వద్ద తన కూతురు ఉన్నట్లుగా స్రవంతి గుర్తించింది. ఆ మేరకు హోటల్ వద్దకు వెళ్లి చంద్రశేఖర్ ను ప్రశ్నించి తన కూతురు వివరాలు తెలియజేయాలని నిలదీసింది. ఆ సందర్భంగా చంద్రశేఖర్ కు, స్రవంతికి మధ్య వాగ్వాదం జరిగింది. తన కూతురు చంద్రశేఖర్ నిర్వహిస్తున్న హోటల్లోనే ఉన్నదని నిర్ధారించుకున్న స్రవంతి ఈనెల 27వ తేదీ కొమరోలు పోలీసులకు ఫిర్యాదు చేసింది .తన కూతురిపై కానే చంద్రశేఖర్ లైంగిక దాడులు జరిపినట్లుగా అనుమానిస్తూ ఫిర్యాదులో పేర్కొన్నది. స్రవంతి చేసిన ఫిర్యాదు మేరకు తాము ఈ నెల 27వ తేదీ రాత్రి కేసు నమోదు చేసి వివరాలను మార్కాపురం డిఎస్పి నాగరాజుకు, గిద్దలూరు సీఐ రామకోటయ్య కు తెలియజేశామని ఎస్సై చెప్పారు. ఆ మేరకు శనివారం మార్కాపురం డిఎస్పి నాగరాజు ,గిద్దలూరు సీఐ రామకోటయ్య తో కలసి తాము తాటిచెర్ల మోటుకు వెళ్లి నేర స్థలాన్ని పరిశీలించి వివరాలు




సేకరించామని ఆయన తెలిపారు. మైనర్ బాలిక తల్లి వ్యక్తం చేసిన అనుమానాల మేరకు మైనర్ బాలికను వైద్య పరీక్షలకు తరలించామని, మెడికల్ రిపోర్టు అందిన వెంటనే కేసు దర్యాప్తు ముమ్మరం చేస్తామని ఆయన వివరించారు. మార్కాపురం డిఎస్పీ నాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా కొమరోలు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# మాజీ ఏఎంసీ చైర్మన్ ఘనశ్యాంను పరామర్శించిన దారపనేని



**పామూరు, పెన్ పవర్, జూన్2, 8**

ప్రకాశం జిల్లా ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అనుచరులు, చిన్ననాటి స్నేహితులు అయినటువంటి అయినా బత్తిని ఘనశ్యాం ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం పరామర్శించారు. ఇటీవల హృదయానికి సంబంధించిన వ్యాధితో కొంత అస్వస్థతకు గురైన ఘనశ్యాం చెన్నైలోని అపోలో హాస్పటల్లో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన ఘన శ్యాం ను దారపనేని ఒంగోలులోని ఘన శ్యాం నివాసంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ ఆరోగ్యం పై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. వరద నాగేశ్వరరావు స్వామి, తదితర మిత్రులు, శ్రేయోభిలాషులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు - ఎస్ ఈ కట్టా వెంకటేశ్వర్లు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 28**

విద్యుత్ వినియోగదారుల కోసం ఆదివారం సెలవు రోజు అయిన విద్యుత్ బిల్లులు చెల్లిచండానికి వీలుగా జిల్లాలోని అన్ని విద్యుత్ బిల్లు కట్టించుకునే కౌంటర్లు ఓపెన్ గా వుంటాయని ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు. అలాగే విద్యుత్ బిల్లులు ఫోన్ పే, డిపార్ట్మెంట్ ఆప్ ద్వారా కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని సూచించారు.

# పురుగు మందుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు





**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 28**

మార్కాపురం మండలంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎరువులు, పురుగు మందుల లైసెన్స్, స్టాక్ రికార్డులు, ఎరువులు, పురుగు మందుల స్టాక్‌ను పరిశీలించారు. శాంపిల్స్‌ను తీసి పరీక్షా కేంద్రాలకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. లైసెన్స్‌లు లేని, నిబంధనలు పాటించని డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు,ఎరువులు,పురుగు మందులను ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కంటే ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. కౌలు రైతులకు ఈ పంట నమోదు, పంటల భీమా, పంట నష్ట పరిహారం, ధాన్యం కొనుగోలు, సబ్సిడీ ద్వారా విత్తనాల పంపిణీ మొదలగు పథకాలు పొందవచ్చని తెలిపారు. ఈ ఏడాది మార్కాపురంలో 1700 మంది రైతులకి కౌలు రైతు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిరంజీవి, డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాసులు,మండల వ్యవసాయ అధికారినీ బుజ్జి బాయ్ , గ్రామ రెవెన్యూ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొన్న కారు - ఒకరు మృతి



**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 28**

కొనకనమిట్ల మండలం చిన్నారికట్ల గ్రామం వద్ద శనివారం ఉదయం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. చీమకుర్తి నుండి నెమలి గుండ్ల రంగనాథ స్వామి దేవాలయానికి వెళ్తున్న మార్గ మధ్యంలో చిన్నారికట్ల వద్ద కారు అకస్మాత్తుగా టైరు పేలడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న ఓ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు కారు టైరు పేలడంతో ఎదురుగా వస్తున్న ఆటోను గట్టిగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల్లో ఒకరు మృతి చెందగా మరో 13 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలియచేసారు. స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడినవారిని సమీపంలోని పొదిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియచేసారు.

# పారిశ్రామిక పార్కులలో పరిశ్రమల స్థాపనకు ఆహ్వానం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 28**

జిల్లాలోని పారిశ్రామిక పార్కులలో ఖాళీగా ఉన్న ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకురావచ్చు అని ఏ.పీ.ఐ.ఐ.సీ. జోనల్ మేనేజర్ మదన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు సమీపంలోని గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్, గిద్దలూరు ఇండస్ట్రియల్ పార్కు, రాగమక్కపల్లి, మాలకొండాపురం, చందలూరులోని ఎం.ఎస్.ఎం.ఈ. పార్కులలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఖాళీ ప్లాట్లు అందుబాటులో ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మరిన్ని వివరాలకు 9133399851 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చని చెప్పారు. అనే వెబ్ సైట్ లో కూడా పరిశీలించవచ్చని తెలిపారు.

# బంగారు బాల్యం సర్వే పూర్తి చేయాలి

## ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 28**

మండలంలోని బంగారు బాల్యం సర్వేలను నిర్వహించి పూర్తి చేయాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య ఆదేశించారు చంద్రశేఖరపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని సచివాలయాల మహిళా పోలీసులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్నారి భవిష్యత్తు కోసం బంగారు బాల్యం సర్వే ద్వారా పిల్లల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేపట్టిందని బంగారు బాల్యం యాప్ ఆధారిత సర్వేను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు ప్రతి చిన్నారి భవిష్యత్తు కోసం ఈ సర్వే కీలకం అందుకే ప్రతి కుటుంబాన్ని చేరుకొని వారి పిల్లల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు తల్లిదండ్రులు లేని పిల్లలను, పేదలను సర్వేలో గుర్తించాలని తెలిపారు ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని, సర్వేలో నిర్లక్ష్యం వహించిన వారిపై



చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, ఈవోపీఆర్డి రమణయ్య, సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండ పై జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన

## అన్నదాన సత్రంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే







**వలేటివారిపాలెం పెన్ పవర్, జూన్ 28:**

మండలంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం మధ్యాహ్నం స్వామివారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదాలను ఎమ్మెల్యే కి అందజేశారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ పరిసరాల్లోని తాగునీటి ప్లాంట్, క్యూలైన్ షెడ్లు, విశ్రాంతి మండపాలు, , పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్నదాన సత్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ భోజనం చేస్తున్న భక్తులతో అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అందించే ప్రసాదాల నాణ్యత లోపాలు లేకుండా స్వచ్ఛమైన ఆహార పదార్థాలు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్ , వలేటివారిపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఇతర పార్టీ నాయకులు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వక్ఫ్ భూములు ఆక్రమించే వారిపై కఠిన చర్యలు

### – వక్ఫ్ బోర్డు సిఇఓ మహమ్మద్ అలీ హెచ్చరిక



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 28**

వక్ఫ్ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వక్ఫ్ బోర్డు సిఇఓ మహమ్మద్ అలీ హెచ్చరించారు. గురువారం ప్రకాశం భవనం లో నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ పొదిలి లో వక్ఫ్ భూములు ఆక్రమించి కట్టడాలు కడుతున్నారని, అక్రమ కట్టడాల పై జిల్లా కలెక్టర్ తో చర్చించగా వెంటనే స్పందించిన కలెక్టర్ రెవెన్యూ, మునిసిపల్ సిబ్బంది అక్రమాలపై తగు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా లో మొత్తం 159 వక్ఫ్ ఇన్స్టిట్యూషన్ కు సంబంధించి 2,835 ఎకరాలు వక్ఫ్ భూములు ఉన్నాయని వీటిలో పలు భూములు ఆక్రమణల కు గురయ్యాయని అన్నారు. ఈ భూముల పై దర్యాప్తునకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారధి మాట్లాడుతూ ఎవరైనా వక్ఫ్ భూములును మోసపూరిత మాటలతో పట్టాలు చేస్తామని, లేదా ప్లాట్ లు వేసి అమ్మడానికి నమ్మబలికి అమ్మకాలు జరుపుతున్నారనీ, అలాంటివి నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు.

# ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు మదన్ శుభాకాంక్షలు తెలిపి, సన్మానించి ఆకుపాటి





**పామూరు, పెన్ పవర్, జూన్28.**

ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీకి నూతన అధ్యక్షులు గా ఎన్నికైన బండారు మదన్ ను ఒంగోలులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్రులు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ సోదర సమానులైన బండారు మదన్ నేతృత్వంలో ఒంగోలు పట్టణంలో టిడిపి పటిష్ట స్థితికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

### – జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 28**

ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కమ్యూనిటీ ప్రాసెస్, నేషనల్ హెల్త్ మిషన్, ఎన్ హెచ్ ఎం, పథకంలో భాగంగా ప్రకాశం జిల్లాలో రూరల్, అర్బన్ ప్రాంతాలలో 63మంది ఆశా కార్యకర్తల నియామకం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు జూన్ 30 నుండి జూలై 06 వరకు ఖాళీగా ఉన్న సచివాలయాలలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన కోరారు. ఆశా కార్యకర్తల నియామకం గ్రామీణ/పట్టణ ఆరోగ్య పారిశుధ్య పౌష్టికాహార కమిటీ ద్వారా వచ్చిన దరఖాస్తుల నుండి ప్రతిభ కలిగిన 3 అప్లికేషన్లు జిల్లా ఆఫీసుకు పంపాలని, వచ్చిన అప్లికేషన్లు డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ వారి ద్వారా నియామకాలు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. టి. వెంకటేశ్వర్లుగారు తెలిపారు.

# నాకు న్యాయం చేయండి అంటూ హోండా షోరూం బయట యువకుడి ధర్నా




**కందుకూరు పెన్ పవర్, జూన్ 28**

పట్టణంలోని హోండా షోరూం వద్ద నాకు న్యాయం చేయాలని గుడ్లూరుకు చెందిన లక్కవరాజు శివాజీ అనే యువకుడు షోరూం బయట ధర్నా చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. శివాజీ తెలిపిన వివరాలు ప్రకారం నెల పది రోజుల క్రితం హోండా షోరూంలో ద్విచక్ర వాహనాన్ని 1,50,000 రూపాయలకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. కొనుగోలు చేసిన వెహికల్ నెలరోజులు తిరగకముందే రిపేరుకు వచ్చిందని ఇదేమిటని షోరూం మేనేజర్ ని అడగగా వెహికల్ ను రిపేర్ చేసి ఇస్తామని చెబుతున్నారని వాపోయారు. వందలో ఏదో ఒక వెహికల్ ఇలా వస్తాయని దానికి షోరూం వారు ఏమి చేయలేరని రిపేరు చేసి ఇవ్వటం తప్ప మేమేం చేయలేమని చెప్పటం బాధాకరంగా పొందని అన్నారు. ప్రజలను మోసం చేస్తున్న హోండా షోరూం వారిపై అధికారులు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాకు న్యాయం జరగకపోతే కన్స్యూమర్ కోర్టులో షోరూంపై కేసు వేయడం జరుగుతుందని హెచ్చరించారు.

**కందుకూరు హోండా షోరూం మేనేజర్ వివరణ...:** షోరూం నియమ నిబంధన ప్రకారం వెహికల్ అమ్మకాలు జరుగుతాయని ఇలాంటి సందర్భాలు వచ్చినప్పుడు నియమ నిబంధనలు పాటిస్తామని తెలిపారు. వెహికల్ ను రిపేర్ చేసి జరుగుతుందే తప్ప మరేమీ చేయలేమని అన్నారు.

# ఆటల పోటీలు మనసుకు ఉల్లాసాన్నిస్తాయి

### సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ





**కందుకూరు పెన్ పవర్, జూన్ 28**

ప్రతి ఒక్కరికి ఆటల పోటీలు ఉల్లాసాన్నిస్తాయని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అన్నారు. శనివారం పట్టణంలోని బాలుర హై స్కూల్ గ్రౌండ్ ఆవరణంలో కందుకూరు డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులకు నిర్వహిస్తున్న ఆటల పోటీలను కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో జరుగుతున్న ఈ ఆటల పోటీలలో గెలుపొంది ఎంపికైన వారిని జూలై 11, 12, 13 తేదీలలో జరిగే జిల్లాస్థాయి ఆటల పోటీలకు పాల్గొనడం జరుగుతుందని ఆమె తెలిపారు. చిన్నతనంలో ఆడుకున్న ఆటలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకొని ఆహ్లాదకరమైన వాతావరణం లో ఆనందపరితంగా కొనసాగించాలని ఆమె కోరారు. మహిళలు ప్రతి ఒక్క విషయంలో పురుషులకు పోటీగా నిలుస్తున్నారని ఈ ఆటల పోటీల్లో కూడా వారికి ఏమాత్రం తీసిపోమని నిరూపించేలా చురుగ్గా పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి తహసిల్దార్ లు, వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన పోరెడ్డి





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి ఇన్ పవర్ జూన్ 28**

ఇందిరా విద్యా సంస్థల చైర్మన్ వెన్న హనుమారెడ్డి ని మార్కాపురం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు గా ఎన్నికైన పోరెడ్డి చెంచిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన పదవికి సహకరించిన హనుమారెడ్డిని ఆయన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయనకు తెలియజేశారు. పార్టీని నమ్ముకున్న వారికి జగన్ అండదండలు ఉంటాయని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీకి చెంచిరెడ్డి నిబందతో కూడిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. రానున్న కాలంలో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం చెంచిరెడ్డిని సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెన్న ఇందిరా, శివరాంపురం సర్పంచ్ డి నాదా గురుబ్రహ్మం, మార్కాపురం మండల ఎస్సీ సెల్ కన్వీనర్ భూదాల గురవయ్య, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిమలుపు అనిల్ రాజ్ లూకా, గాయం శివారెడ్డి,

# జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే దామచర్ల భేటీ



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 28**

ప్రకాశం జిల్లా కలెక్టర్ అన్సారియా ని వారి కార్యాలయంలో శనివారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు కలిశారు. ఒంగోలు నియోజకవర్గంలోని పలు సమస్యలతోపాటు నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు. వీటితోపాటు జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. ముందుగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కలెక్టర్ ను అభినందించారు.

# పీవీ నరసింహారావు జీవిత ఆశయాన్ని నేటి రాజకీయ నాయకులు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28**

స్థితప్రజ్ఞుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు అయిన స్వర్గీయ మాజీ మన ఎకైక తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జీవిత ఆశయాన్ని, స్ఫూర్తిని నేటి రాజకీయ నాయకులు, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. శనివారం స్వర్గీయ మన మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 104 వ జయంతి సందర్భంగా, విగ్రహ కమిటీ కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని మెయిన్ రోడ్డు, ప్రధాన పార్క్ పక్కన గల, స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, జనసేన పార్టీ నాయకుడు, గద్దం రాజు,బిజెపి నాయకులు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి , కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు స్వర్గీయ పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ మహనీయుడు చేసిన సేవలను గూర్చి మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, మన ఎకైక తెలుగు ప్రధానమంత్రిగా, మన దేశానికి, మన రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివి అంటు, ఆమహనీయుని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి, ఆ మహనీయుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనం పాటించి, స్వర్గీయ పీవీ నరసింహారావు దేశానికి, మన రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మచిలీపట్నం తో స్వర్గీయ పీవీ నరసింహారావుకు ఎంతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. పరిపాలనా రంగంలో సంస్కరణలకు ఆద్యుడిగా, మానవీయ ముఖం గల ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా స్వర్గీయ పీవీ నరసింహారావు, ఈనాటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. స్వర్గీయ మన తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సంస్కరణల వల్ల మనదేశంలో సాఫ్ట్వేర్ రంగం అనూహ్యంగా పెరిగి డాలర్ల రూపంలో ఆదాయం పెరిగింది అన్నారు. విదేశీ మారక ద్రవ్యం నిల్వల్లో సురక్షిత స్థాయికి చేరుకున్నాము అన్నారు స్వర్గీయ పీవీ ఆనాడు చేసిన సంస్కరణలు వల్లే నేడు మన భారతదేశం ఈ స్థాయిలో ఉంది అన్నారు. నేటి వైసీపీ పాలకులు మహనీయులను కూడా గౌరవించలేని పరిస్థితిలో ఉన్నారు అన్నారు. స్వతంత్ర సమరయోధుడు మచిలీపట్నం అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్యా స్మారక భవన నిర్మాణానికి మచిలీపట్నంలో పాలకులు అడ్డు తగలడం సిగ్గుచేటు అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు చేసిన కృషి వల్ల నూతన యువతరానికి ఉద్యోగ అవకాశాలు పెరిగాయి అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు తెలంగాణ వ్యక్తి అయినప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు కూడా రాష్ట్ర విభజన కోరుకోలేదు అన్నారు. విభజన జరిగితే రాష్ట్రానికి ఎంతో నష్టం వస్తుందని ఆయన ఆనాడే చెప్పారు అన్నారు. సూక్ష్మ బుద్ధి గల రాజకీయ చతురతతో, విశిష్ట గుణ సంపదతో, నిరంతరం అధ్యయన విద్యార్థి లాగా నేర్చుకునే వారు స్వర్గీయ పీవీ నరసింహారావు అన్నారు. ఆయనకి ఉన్నదంతా పేద ప్రజల కోసం ఇచ్చి, ప్రధానమంత్రి స్థాయిలో కూడా ఒక సామాన్య వ్యక్తి లాగా ఉండేవారన్నారు. దక్షిణ భారత ఆత్మ గౌరవ కేతనం మన పీవీ నరసింహారావు అన్నారు. తెలుగువాడిగా స్వర్గీయ పీవీ నరసింహారావు చేసిన సేవలు, రెండు తెలుగు రాష్ట్రాలు భావితరాలకు తెలిసేలాగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరారు. స్వర్గీయ పీవీ నరసింహారావు పరిపాలన తో పాటు గా, మంచి కవిగా సాహిత్య, సాంస్కృతిక విషయాలపై కూడా ఎక్కువ మక్కువ చూపేవారని అన్నారు. గ్రంధాలు బాగా చదివి రచనలు చేసేవారు స్వర్గీయ పీవీ అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా చేసిన పదవీ కాలంలో బలహీన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేయడం జరిగిందన్నారు. జస్వర్గీయ పీవీ నరసింహారావు నాయకత్వంలో అప్పటి శాసనసభలో చారిత్రాత్మకమైన భూ సంస్కరణల చట్టం ఆమోదించడం జరిగింది అన్నారు. ఎన్నో అంతర్జాతీయ వేదికలపై భారతీయ శాంతి సందేశాన్ని స్వర్గీయ పీవీ అందించడంతో, మానవాళి అస్తిత్వానికి ముప్పు తెస్తున్న పలు అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడంలో కృతకృత్యులు అయినారు స్వర్గీయ మన మాజీ ప్రధాని పి.వి అన్నారు. స్వర్గీయ మన తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలు ఎన్నో రకాలుగా ఉన్నాయని అవన్నీ కూడా నేటి యువతకు తెలియజేయాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. స్వర్గీయ మన తెలుగు ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ప్రధానిగా చేస్తున్నప్పుడు, బీసీ నాయకుడు అప్పటి ఎంపీ కేపీ రెడ్డయ్య యాదవ్ మద్దతునివ్వడం ఎంతో ఆనందం అనిపించిందని, స్వర్గీయ పీవీ తో మాజీ ఎంపీ రెడ్డయ్యకు ఉన్న సత్సంబంధాలు ఎప్పటికీ మరువ లేనివి అని అన్నారు. స్వర్గీయ పీవీ ప్రధానిగా ఉన్న సమయం నుంచే భారతదేశంలో నూతన ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాయని, వీటి ఫలితంగానే నేడు దేశం అభివృద్ధి దిశలో పురోగమిస్తోందని అన్నారు. మచిలీపట్నంలో స్వర్గీయ పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని మాజీ ఎంపీ కేపీ రెడ్డయ్య ఏర్పాటు చేసి స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతులు, వర్ధంతులు ప్రతి సంవత్సరం విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి, పి.వి .ఫణి కుమార్ ఆధ్వర్యంలో చేస్తూ భావితరాలకు స్వర్గీయ పీవీ నరసింహారావు జీవిత విశేషాలను తెలియజేయడం ఎంతో ఆనందదాయకం అన్నారు. సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా భూసంస్కరణలను అమలు చేసిన స్వర్గీయ పీవీ నరసింహారావుకు కూడా మన వ్యవసాయక సమాజం ఖచ్చితంగా రుణపడి ఉండాలి అన్నారు. స్వర్గీయ పీవీ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామీణ సమాజంలో భూస్వామ్య, పెత్తందారీ తనాన్ని బలహీన పరచాలని నిశ్చయించుకున్నారు. ఆగస్టు 30, 1972లో భూసంస్కరణల చట్టాన్ని రూపొందించి జూన్ 1, 1973 న అమల్లోకి తెచ్చారు అన్నారు. ఎన్నో సంస్కరణలకు ఆద్యం పోసిన స్వర్గీయ పీవీ నరసింహారావు ప్రజలకు, మన దేశానికి చేసిన సేవలు చెప్పుకోవాలంటే అనేకం ఉన్నాయని, అలాంటి మహనీయుని జయంతులు, వర్ధంతులు భావితరాలకు తెలియజేసేలా చేయడం మనందరి కర్తవ్యం అన్నారు స్వర్గీయ పీవీ నరసింహారావు న్యాయవాదిగా కూడా ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు ఏ రంగంలో పనిచేసిన సాహిత్య, సాంస్కృతిక విషయాలపై మక్కువ చూపేవారు అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు గ్రంథాలు బాగా చదివేవారని, రచనలు చేసేవారని అన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు మన ఏకైక తెలుగు ప్రధానిగా 1991 జూన్ 21న ప్రధానమంత్రి పదవి చేపట్టి, క్షీణ దిశలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, గద్దం రాజు, ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి, పి. వి. ఫణి కుమార్ లతోపాటుగా మార్కెట్ యార్డ్ చైర్మన్, , కుంచే నాని, గుమ్మడి విద్యాసాగర్, న్యాయవాది, పుప్పాల ప్రసాద్, సురిశెట్టి హరికృష్ణ, లంకి శెట్టి నీరజ, ఎన్ .వసంతకుమారి, బడుగు ఉమాదేవి, బ్రాహ్మణ సంఘం నాయకులు,, మోపర్తి సుబ్రమణ్యం, కాళీపట్నపు రఘు, వేమూరి నాగసాయి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## మంతెన వారి పాలెం గ్రామంలో నట్టల నివారణ మందు, దాణా పంపిణీ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 28**

పిట్టలవాణిపాలెం మండలంలోని మంతెన వారి పాలెం గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు,దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు లక్కంరాజు వెంకటపతి రాజు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం లో నాలుగు సార్లు జీవాలకు నట్టల నివారణ ముందుకు శ్రీకారం చుట్టింది అన్నారు.ఈ మందు వల్ల జీవాలలో పెరుగుదల బాగుంటుంది అని, పునరుత్పత్తి సమస్యలను తగ్గించ వచ్చు అన్నారు.పాడి రైతులకు దానా50 శాతం సబ్సిడీ తో కేవలం555రూపాయలకు మాత్రమే అందించటం ఒక శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కాటూరి తిరుమల తేజ,సిబ్బంది పాల్గొన్నారు..

## మడక గ్రామంలో ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

**పలు అభివృద్ధి పనులపై సూచనలు**

**- ఎంపీడీఓ అరుణ కుమారి**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28:**

పెడన మండల పరిధిలోని మడక గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో అరుణ కుమారి డిప్యూటీ ఎంపీడీవో;;ఎం నాగిరెడ్డి తో;;కలిసి శనివారం ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతి పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించి,రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామంలోని నిర్వహిస్తున్న పారిశుధ్యం పనులను ఆమె పరిశీలించారు. ఇంటింటికి వ్యర్థాల సేకరణ, సంపద సృష్టి కేంద్రాన్ని,త్రాగునీరు, మైక్రో ఫిల్టర్లను పనితీరును ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మడక గ్రామ పంచాయతీ కార్యదర్శి అనురాధ, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర - 2025 లో భాగస్వామ్యమైన విక్కుర్తికి సర్టిఫికెట్ ప్రధానం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 28**

యోగాంధ్ర - 2025 లో భాగస్వామ్యమైన ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. యోగ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించింది. యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యమైనందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విక్కుర్తి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, సర్టిఫికెట్ ను అందజేశారు. సర్టిఫికెట్ తో పాటు కృతజ్ఞతలు తెలుపుతూ, శ్రీనివాస్ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సందేశాన్ని పంపింది. యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యమైన తనకు ముఖ్యమంత్రి సర్టిఫికెట్ ను పంపించడం సంతోషంగా ఉన్నదని ఈ సందర్భంగా విక్కుర్తి అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని యోగ చేయడానికి సమయాన్ని కేటాయిస్తేనే ప్రభుత్వ ఉద్దేశం నెరవేరుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. తనతో పాటు యోగ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.




# జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు, మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్






**పెన్ పవర్, గుంటూరు, జూన్. 28.**

గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్‌లో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం గుంటూరు ఛైర్‌పర్సన్, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, సమాచార ప్రసార శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు, పురోగతిపై సమీక్షించడంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. సమీక్షా సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి హాజరయ్యారు. కత్తెర హెనీ క్రిస్టినా, చైర్‌పర్సన్, జిల్లా ప్రజా పరిషత్, గుంటూరు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్యే, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ కుమార్. జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో, గుంటూరు మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో, పెమ్మసాని చంద్రశేఖర్ , కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చే ప్రధాన సంక్షేమ పథకాలు మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిని అంచనా వేయడానికి శాఖాధిపతులతో (హెచ్ ఓ డి ఎస్) వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. పారదర్శకత, జవాబుదారీతనం మరియు అంతర్-విభాగ సమన్వయాన్ని నొక్కి చెబుతూ, ఆలస్యమైన పనులను వేగవంతం చేయాలని మరియు అర్హత కలిగిన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలను అందజేయాలని మంత్రి అధికారులను కోరారు. జాతీయ అభివృద్ధి పథకాల విస్తృత లక్ష్యాలతో జిల్లా స్థాయి ప్రయత్నాలను సమన్వయం చేయవలసిన అవసరాన్ని ఆయన చెప్పారు. రహదారులు, దక్షిణ మధ్య రైల్వేలు, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఇంధనం, పంచాయతీ రాజ్ వంటి శాఖల అధికారులు ప్రగతి నివేదికలను సమర్పించి అమలు సవాళ్లపై ఆందోళనలను లేవనెత్తారు. సమస్యలను పరిష్కరించడంలో పూర్తి మద్దతు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు మరియు విభాగాలు సామర్థ్యం, ??సమన్వయం మరియు చేరువను పెంచాలని కోరారు.

# అన్నక్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చెయ్యాలి -నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 28.**

క్యాంటీన్లలో ఆహార సరఫరాకి నిర్దేశిత సమయాన్ని పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పరిశీలించి, మౌళిక వసతుల కల్పనకు




చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించేలా, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అక్షయపాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. క్యాంటీన్లలో శుభ్రమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్లలో ఆహార పదార్ధాల నాణ్యత, సూచనలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని, క్యూఆర్ కోడ్ పై క్యాంటీన్ కి వచ్చే వారికి తెలియచేయాలన్నారు.

## గుంటూరు జిల్లా పోలీస్ విభాగానికి కారును బహుకరించిన, చలపతి విద్యాసంస్థల అధిపతి చలపతి.ఆంజనేయులు.





**పెన్ పవర్, గుంటూరు, జూన్. 28**

పోలీస్ కార్యాలయంలో గుంటూరు జిల్లా పోలీస్ విభాగానికి చలపతి విద్యాసంస్థల తరపున ఆ సంస్థల అధిపతి, మాజీ ఎమ్మెల్యే చలపతి.ఆంజనేయులు బహుకరించిన "నాలుగు చక్రాల నూతన మహీంద్రా కారు" ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మహేంద్ర కారును అందించిన దాత చలపతి. ఆంజనేయులు కి పేరుపేరున ధన్యవాదములు తెలిపి, పోలీస్ విభానికి కారును బహుకరించడం సంతోషకరమైన విషయం అని భవిష్యత్తులో మరిన్ని సహాయాలను పోలీస్ వారికి అందించి తద్వారా పోలీస్ వారు ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. చలపతి విద్యాసంస్థల అధిపతి, చలపతి .ఆంజనేయులు వాహనం యొక్క పత్రాలను, తాళాలను ఎస్పీ కి అందించగా, ఎస్పీ ఆంజనేయులు కి కృతజ్ఞతలు తెలిపినారు. దాతల ద్వారా జిల్లా పోలీస్ విభాగానికి కారుని తీసుకురావడంలో కృషి చేసిన తుళ్లూరు డిఎస్పీ మురళి కృష్ణ ని మరియు తాడికొండ సీఐ వాసు ని ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ .మిగిలిన పోలీస్ అధికారులు కూడా తమ వంతు ప్రయత్నం చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ(ఏఆర్) ఏ.హనుమంతు , తుళ్లూరు డిఎస్పీ మురళీ కృష్ణ , తాడికొండ సీఐ వాసు , ఆర్ఐలు శ్రీహరి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# దామా మల్లేశ్వరరావుకు అభినందనల వెల్లువ









**కందుకూరు పెన్ పవర్, జూన్ 28:**

కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన దామా మల్లేశ్వరరావుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతిపక్షంలో సైతం పార్టీకి అండగా నిలిచారని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని అనేకమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మల్లేశ్వరరావుకు శాలువాలతో బొకేలతో ఘనంగా సత్కరించారు. మల్లేశ్వర రావు కు అభినందనలు తెలియజేసిన వారిలో పట్టణ రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసులు, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, తానికొండ శ్రీనివాసులు, మంచిరాజు మురళీమోహన్, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ మున్నా, పసుపులేటి రమణయ్య, అత్తంటి శివకృష్ణ, సవిడిబోయిన వెంకటకృష్ణ, గుమ్మా శివ, ముప్పవరపు వేణు, కూనం నరేంద్ర, పల్లపోతు వెంగళరావు, రవిచంద్ర, మా బాషా, బోయపాటి శ్రీను, బ్రహ్మయ్య, గుర్రం మల్లికార్జున, ముచ్చు ఓంకారం, కల్లూరి శైలజ, ముచ్చు లక్ష్మీరాజ్యం, అత్తంటి శ్రీలక్ష్మి, కంసాని మయూరి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా కల్లూరి శైలజ



**కందుకూరు పెన్ పవర్, జూన్ 28**

తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్లూరి శైలజ కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కుసుమకుమారి, టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మీ నాయకత్వంలో కందుకూరు మహిళా విభాగం మరింత బలోపేతం అవుతుందని, మహిళల ఆశయాలకు, ఆకాంక్షలకు మీరు నిజమైన ప్రతినిధిగా నిలుస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు. ఈ కొత్త బాధ్యతలో మీరు మరింత విజయం సాధించాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. శైలజ కు మహిళా నాయకురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, అత్తంటి శ్రీలక్ష్మి, కంసాని మయూరి తదితర మహిళా నాయకురాలు అభినందనలు తెలిపారు.

## మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, జూన్ 28**

తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై దాడిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులకు దౌర్జన్యాలకు తావులేదు అని అన్నారు. ప్రజల గొంతుకను వినిపించే మీడియా సంస్థలపై దాడి అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే అని అన్నారు. మహా న్యూస్ కథనాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలే తప్ప దాడులు చేయడం సరైన సంస్కృతి కాదు అని అన్నారు. సమాజం ఇలాంటివి ఎప్పటికి ఆమోదించరు, మహా టీవీపై దాడి చేసినవారిపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సంఘీభావం తెలియజేశారు.

## గ్రామ సచివాలయాల్లో నిరుపయోగంగా ఫైబర్ నెట్ బాక్సులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 28**

చంద్రశేఖరపురం మండలంలోని 15 గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫైబర్ నెట్ బాక్సులు పనిచేయక నిరుపయోగం మారాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫైబర్ నెట్ బాక్సులు పనిచేసిన దాఖలాలు లేవు పలు గ్రామాల్లో ఇంటర్నెట్ సౌక్యం సరిగ్గా లేకపోవడంతో గ్రామ సచివాలయ సిబ్బంది సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రజలకు అనేక సర్వీసులు డిజిటల్ వర్కులను సకాలంలో పూర్తి చేయడం కోసం నెట్వర్కు అవసరము అయితే గ్రామ సచివాలయాల్లో ఫైబర్ నెట్ బాక్సులు ఉన్నప్పటికీ అవి పనిచేయక ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకుండా ఉన్నది ప్రజలకు సకాలంలో సేవలందించడానికి డిజిటల్ సౌకర్యాలు ఎంతగానో అవసరమై ఉన్న సమయంలో నెట్వర్క్ సమస్యలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి ఎంతోమంది ప్రజలు సచివాలయాలకు వచ్చి నెట్వర్క్ పనిచేయకపోవడంతో ఇంటర్నెట్ సమస్యల కారణంగా వారి పనులు పూర్తి కావడం లేదు పలు గ్రామా సచివాలయంలో పోను ద్వారా కూడా ఇంటర్నెట్ పనిచేయకపోవడంతో సచివాలయ సిబ్బంది పనుల మీద వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి ఫైబర్ నెట్ ను ఉపయోగపడేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




## లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయాలని రైతుల అర్ధ నగ్న ప్రదర్శన








**కందుకూరు పెన్ పవర్, జూన్ 28**

లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు పట్టణంలోని 27వ పొగాకు వేలం కేంద్రంలో వేలంను నిలిపివేసి రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పొగాకు బోర్డు వేలం కేంద్రాల నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయకపోతే మా పరిస్థితి ఏమిటని, ఈ సంవత్సరం బోర్డు ముగింపు దశకు వచ్చిందని ఇప్పుడు కూడా నాణ్యమైన పొగాకు కావాలంటే ఎలా వస్తుంది అని వారు ప్రశ్నించారు. లోగ్రేడు పొగాకు కొనుగోలు జరిగేంతవరకు వేలంపాటను నిలిపివేస్తామని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పొగాకు రైతులకు న్యాయం చేస్తామని చెబుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం మమ్మల్ని పట్టించుకున్న నాధుడే లేరని వారు వాపోయారు. పొగాకు రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్, జివిబి కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తులోడ్ క్రమబద్ధీకరణకు ఈనెల 30 వరకు గడువు

### విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ వెల్లడి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 28**

చంద్రశేఖరపురం మండలంలోని విద్యుత్తు వినియోగదారులకు విద్యుత్తులోడ్ ను క్రమబద్ధీకరించడానికి విద్యుత్ సంస్థ ఇచ్చిన గడువు జూన్ 30తో ముగుస్తుందని విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా కిలోవాట్ లోడ్ క్రమబద్ధీకరణకు 2000 రూపాయలు చెల్లించాలి కానీ ప్రభుత్వము 50 శాతం ప్రభుత్వము చెల్లిస్తుందని కిలో వాట్ కు వెయ్యి రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని విద్యుత్తు వినియోగదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీ సేవలో లేదా విద్యుత్ రెవిన్యూ కార్యాలయంలో డబ్బులు చెల్లించి తగిన రసీదు తీసుకోవాలని కోరారు. విద్యుత్ వినియోగదారులు తగిన విధంగా మీరు వాడే విధానాన్ని బట్టి లోడ్ ను సవరించి చేసుకోవడానికి సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత క్రమబద్ధీకరణ చేయని వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దారపనేని.

**పామూరు, పెన్ పవర్,జూన్28**

నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, ధర్మపత్ని సుధారాణి, కుమారులు శ్రీరామ్ చౌదరి, నందకిషోర్ చౌదరి శనివారం కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చావ కాంతమ్మ, మేడసాని వెంకటస్వామి, నాగలక్ష్మి మరియు బంధుమిత్రులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దారపనేని సుబ్బారావు ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ తో దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## గుంటూరులో మున్సిపాలిటీ చెత్త క్లీనింగ్ ఎంత చెత్తగా ఉందో చూడండి - ఆర్ఎంపి డాక్టర్ సలాం









పెన్ పవర్, గుంటూరు, జూన్. 28.

గుంటూరులో ఆనందపేట పాత గుంటూరు మున్సిపాలిటీ చెత్త క్లీనింగ్ సరిగ్గా లేదు. మున్సిపాలిటీ చెత్త క్లీనింగ్ సరిగ్గా లేకపోతే, మీరు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు లేదా సామాజిక మాధ్యమంలో ప్రచారం చేయవచ్చు, అని అధికారులు చెప్పారు. కానీ అన్ని చేసిన ప్రయోజనం లేదు. చెత్త పారవేయటం కోసం అన్ని ప్రాంతాలలో మరిన్ని పెద్ద చెత్త డబ్బాలు, ఏర్పాటు చేయాలి మున్సిపాలిటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి లేదంటే ప్రజలు అనారోగ్యం పాలవుతారు తక్షణమే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. మున్సిపల్ అధికారులు మీరు తక్షణమే యాక్షన్ తీసుకొని కార్పొరేషన్ లేదా సంబంధిత అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# బందరు అభివృద్ధి కూటమి లక్ష్యం - మంత్రి కొల్లు రవీంద్ర!

- బందరు అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోం
- ఐదేళ్ల అధికారాన్ని వాడుకుని బందరుని దోచుకున్నారు
- బందరు గురించి మాట్లాడే ముందు బడ్జెట్ ఆమోదించండి
- అభివృద్ధిని అడ్డుకునే అత్యంత నీచ నాయకునిగా పేర్ని నాని చరిత్రలో నిలిచిపోతాడు
- మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయం పక్కన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొల్లు రవీంద్ర







స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, జూన్, 28:

బందరుని అభివృద్ధి పథంలో నడిపించడమే తన తక్షణ కర్తవ్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర. ఈ మేరకు మచిలీపట్నం మున్సిపల్ ఆఫీస్ పక్కన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు. మున్సిపల్ కార్యాలయానికి ఆనుకుని, సుమారు 10 డివిజన్లకు ఆనుకుని ఉన్న డ్రైన్ ఆక్రమణలకు గురవ్వడంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. గత ఐదేళ్ల పాలకులు పట్టించుకోకపోవడం, రాజాగారి సెంటర్ వద్ద కక్ష సాధింపు చర్యల్లో భాగంగా పనుల్ని నిర్లక్ష్యం చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వంగవీటి రాధా వచ్చి ఇక్కడ షాపు ప్రారంభించారనే కక్షతో అభివృద్ధి పనుల్ని అడ్డుకున్నారు. రోడ్లపై నడవాలంటేనే ప్రజలు నిత్యం నరకం అనుభవించారు. వారి కష్టాలు చూసి.. అధికారంలోకి రాగానే పనుల్ని ప్రారంభించాం. ఆక్రమణలను తొలగించి అభివృద్ధికి శ్రీకారం చుట్టాం. రోడ్డుకు రెండు వైపులా డ్రైన్ నిర్మాణంతో పాటుగా, ఆక్రమణలను తొలగించి రోడ్డును విస్తరించాం. సుమారు రూ. 7.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. నెల రోజుల్లోనే పనులు పూర్తి చేస్తాం. మచిలీపట్నం అభివృద్ధికి ఈ ప్రాంతాన్ని మోడల్ గా అభివృద్ధి చేసి చూపిస్తాం. మూడు నెలల పాటు బడ్జెట్ ఆమోదించకుండా అడ్డుకుంటున్న వైసీపీ నేతల్ని ఏమనాలో వారే సమాధానం చెప్పాలి. బందరు అభివృద్ధి కోసం ఇంతగా తాపత్రయపడుతుంటే బడ్జెట్ ఆమోదించడానికి ఏమైంది? కొడుకుని ఎలాగైనా గెలిపించుకోవాలనే లక్ష్యంతో గత ఎన్నికల ముందు కొబ్బరికాయలు కొట్టి డ్రామాలాడారు. 15వ ఆర్థిక సంఘం నుండి రావాల్సిన రూ. 10 కోట్లు నిధులు ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలి.

అమృత్ పథకం ద్వారా రావాల్సిన నిధులకు మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకుండా మీరు చూపిన నిర్లక్ష్యం కారణంగా వెనక్కి వెళ్లిపోతే మేము ఏడాది కాలంలోనే రూ. 73 కోట్లు తీసుకొచ్చాం. రూ. 39 కోట్లతో రెండు ఎస్టీపీలు, వాటర్ సప్లైకి సంబంధించి రూ. 16 కోట్లు తీసుకొచ్చాం. జెడ్పీ సెంటర్లో రూ. 2.70 కోట్లతో పచ్చగా మారుస్తున్నాం. రూ. 2.20 కోట్ల విలువైన కాంపాక్టర్లతో చెత్త మొత్తాన్ని గుంటూరుకు తరలించి బందరుని చెత్త రహిత ప్రాంతంగా మారుస్తున్నాం. అక్టోబర్ 2 నాటికి స్వచ్ఛమైన ప్రాంతంగా మార్చేందుకు కట్టుబడి పని చేస్తున్నాం. సిల్టు కాంట్రాక్టులకు గతంలో ముందుకు రావాలంటేనే భయపడ్డారు. కానీ నేడు ఏడాదిలోనే మొత్తం పనులు పూర్తి చేశాం. స్వార్ధ రాజకీయాల కోసం బందరును తాకట్టు పెట్టాలనుకున్న వ్యక్తుల్ని ఎప్పటికీ ప్రజలు క్షమించరు. బందరు అభివృద్ధి కోసం సలహాలు సూచనలు అందించే అధికారులపై నిందలేయడానికి సిగ్గుపడాలి. పంపుల చెరువులో ఉండే క్లాసిఫయర్స్ లో 13 అడుగుల మేర బుదర పేరుకుపోతే దాన్ని తొలగించడానికి కూడా మనసు రాని వీళ్లు అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది.

బందరు విషయంలో చిత్తశుద్ధి ఉంటే.. బడ్జెట్ ఎందుకు ఆమోదించనీయడం లేదో ప్రజలు ఆలోచించాలి. మచిలీపట్నాన్ని అభివృద్ధి పథోంల నడిపించడం లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. మూడు స్తంభాల సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు ఉన్న రోడ్డును అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే రూ. 2 కోట్లు మంజూరయ్యాయి. అదే సమయంలో మూడు స్తంభాల సెంటర్ నుండి పోర్టు రోడ్డు రైల్వే స్టేషన్ వరకు ఉన్న రోడ్డుని కూడా విస్తరించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి. టూరిజం హబ్‌గా మచిలీపట్నం అభివృద్ధి చేయాలని మేము ప్రయత్నిస్తుంటే.. కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బందులు పెడుతున్నారు. భోగరాజుపట్టాభి సీతారామయ్య మెమోరియల్ నిర్మాణానికి మేము ప్రయత్నిస్తుంటే.. కనీసం బడ్జెట్ కూడా రాకుండా వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారు. బందరు అభివృద్ధిని అడ్డుకునేందుకు మీరు ప్రయత్నిస్తే న్యాయ పోరాటం చేస్తాం. అవసరమైతే పాలక వర్గాన్ని రద్దు చేసైనా అభివృద్ధి చేసుకుంటాం. నెల రోజుల్లోనే ప్రారంభోత్సవ సభ నిర్వహించి చూపిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# చట్టాలపై పరిపూర్ణ అవగాహన అవసరం















స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం,జూన్, 28:

జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా పరిపాలన యంత్రాంగం సంయుక్తంగా ఈరోజు స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ నందు నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి, జిల్లా కలెక్టర్ శ్రీ డీ.కే బాలాజీ, ఐఏఎస్, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఐపీఎస్, పాల్గొన్నారు. వీరితోపాటు 9 వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సుజాత, 10 వ అదనపు జిల్లా న్యాయమూర్తి బాబు నాయక్, ఫోక్సొకోర్టు జిల్లా న్యాయమూర్తి జి. వెంకటేశ్వర్లు , పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ వి. నాగేశ్వరరావు ,జిల్లా సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు, ఇతర పోలీస్ ,రెవెన్యూ, న్యాయ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. మొదటగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ,ఇతర న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి తో కలిసి ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కృష్ణాజిల్లా పోలీస్ సైబర్ క్రైమ్ స్టాల్, మహిళా పోలీస్ స్టేషన్ స్టాల్ ఇతర విభాగాల వివిధ రకాల స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ..జిల్లాలోని న్యాయ సేవాధికార సంస్థ ప్రభుత్వానికి న్యాయ వ్యవస్థలకు మధ్య వారిదిగా పనిచేస్తుందన్నారు. దీని ద్వారా సామాన్యులకు న్యాయం అందుబాటులో ఉంచడం, సాంఘిక దురాచారాల పోరాటంపై ప్రజలకు అవగాహన కల్పించడం, చిన్నపిల్లల యొక్క రక్షణ చట్టాల గూర్చి పూర్తి అవగాహన కల్పించడం వంటి ఇంకా అనేక రకాల సేవలను పూర్తి ఉచితంగా అందిస్తుందన్నారు. ఉచితంగా అందించే సేవలపట్ల చులకన భావం కలిగి ఉండొద్దని తెలియజేశారు. వృద్ధులకు న్యాయ సేవా అందించడం మరియు వారి సంరక్షణ ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా న్యాయ సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని దీనికోసం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపారు. ప్రతి పౌరునికి సమన్యాయం సమాన అవకాశాలు కల్పించాలని రాజ్యాంగం తెలియజేస్తుందన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న న్యాయ చట్టాలనుకొచ్చి ప్రజల్లో అవగాహన పెంపొందిస్తే వారికి జరిగిన అన్యాయం గూర్చి న్యాయం పొందడం తేలిక అవుతుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అప్పుడే మనం సరైన న్యాయం పొందగలమని కిందిస్థాయి వ్యక్తులు కూడా చట్టాలపై అవగాహన కలిగి ఉంటే న్యాయం పొందడం సులభం అవుతుందని తెలిపారు. అలాగే యువతి, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. అదేవిధంగా అన్ని శాఖలతో సంయుక్తంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా న్యాయం అందించే దిశగా అనేక చర్యలు చేపడుతుందని, సమాజంలో ఉన్న బాల్య వివాహాలు, ఇతర సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు విశిష్ట కృషి చేస్తుందని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ...కొత్త సలహా న్యాయ సేవ ఎలా ఉంటుందో అనేది ఉదాహరణగా వివిధ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. చట్టాలపై అవగాహన లేక న్యాయపోరాటం చేయలేక న్యాయస్థానం వరకు వెళ్లే ఆర్థిక స్థోమత లేని ఎంతోమందికి న్యాయమందించడానికి పోలీస్, రెవెన్యూ, న్యాయశాఖ కలిసికట్టుగా పనిచేస్తుంది. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అప్పుడే మన సరైన న్యాయం పొందగలమని, ఈమధ్య పరిశీలించిన నేరాలను గమనిస్తే ప్రతి ఒక్కరు అతి చిన్న వయసులోనే కేసులలో చిక్కుకొని ఉన్నారని తెలిపారు. కనుక వారి పిల్లల పట్ల ప్రతి ఒక్క తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి వారి యొక్క నడవడికపై నిఘా ఉంచాలి. వారితో స్నేహపూర్వకంగా మెలిగితే వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు మనం అంచనా వేయవచ్చు. మహిళల రక్షణ కల్పించేందుకు ఫోక్సో ఇతర రక్షణ చట్టాలు ఉన్నాయి. కేవలం రెవెన్యూ, పోలీస్ శాఖల ద్వారానే న్యాయం జరుగుతుందనుకోవద్దు. డిస్టిక్ లీగల్ సెల్ ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణమే న్యాయమందుతుందన్నారు. మత్తు పదార్థాలు గంజాయి వంటి వాటిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దానికి సంబంధించిన సమాచారం ఎవరికి తెలిసిన వెంటనే 1972 నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును నిర్దేశించుకోవాలని, ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా జరుగుతున్న సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి సామాజిక మాధ్యమాల వినియోగంలో గాని, అపరిచితుల ఫోన్ కాల్స్ కానీ స్పందించవద్దని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క నడవడిక పై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.



# అక్రమ మట్టి తోలకాలపై మెరుపు దాడి చేసిన అధికార యంత్రాంగం

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28

బంటుమిల్లి మండలంలోని పెందుర్రు పంచాయతీ, ముల్లపర్రు పంచాయతీ రామల మోడీ గ్రామంలో అనధికార మట్టి తొలకాలు చేస్తున్న వారిపై ఆర్డీవో స్వాతి ఆదేశాలతో బంటుమిల్లి తహసీల్దార్ కాగిత పూర్ణా చంద్రరావు నెత్రుత్వంలో ఆర్ఐ బత్తుల శివ శంకర్, రెవిన్యూ సిబ్బంది తో కలిసి మెరుపు దాడి చేశారు. అనుమతులు లేకుండా మట్టి తొలకాలు చేస్తున్న 7 మట్టి ట్రాక్టర్లు పట్టుకోవటం జరిగింది. ఒక్కో ట్రాక్టర్ కు 1500 చొప్పున జరిమానా వేశారు. మొత్తం 10500 రూపాయలు జరిమానా విధించారు. తమ గ్రామంలో అనధికార మట్టి తొలకాలు జరుపుతూ, విపరీతమైన వేగంతో రై రై అంటు తిరుగుతున్నా మట్టి బళ్ళు అడ్డుకున్న రెవిన్యూ అధికారులను పలువురు అభినందించారు. యిదిలా ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో మట్టి ట్రాక్టర్లు ఫొటోలు, వీడియోలు తీస్తున్న మీడియా ప్రతినిధులు పై చేరుకుమిల్లి కి చెందిన మట్టి దళారీ మీ సంగతి తెలుస్తా, నా మట్టి బళ్ళు మీరే పట్టిస్తున్నారు. అనడం విశేషం. ఇదిలా ఉండగా అక్రమంగా మట్టి తరలిస్తున్న 7 ట్రాక్టర్లకి జరిమానా ఇదించడంతోపాటు మరలా ఎక్కడైనా అనుమతులు లేకుండా మట్టి త్రవ్వకాలు చేపట్టిన మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించిన వారిపై చర్య కఠినంగా ఉంటుందని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

# ఘనంగా జరిగిన మైత్రి ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం...








**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28**

మైత్రి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ మూడవ వార్షికోత్సవం శనివారం మచిలీపట్నంలో షార్కి గర్ల్స్ హాస్టల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాల లో 629 సేవా కార్యక్రమాలు నిర్వహించి మైత్రి ఫౌండేషన్ ప్రజలు మనల్ని పొందిన సేవా సంస్థగా గుర్తింపు పొందిందని మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు ఏ. ఆర్. కే. వరప్రసాద్ అన్నారు. గత మూడు సంవత్సరాలలో రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులకు పుస్తకాలు బట్టలు ఇచ్చే కార్యక్రమాలు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక సహాయాలు వంటి సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ కార్యదర్శి డి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మచిలీపట్నం బార్ అసోసియేషన్మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మానవ సేవే" మాధవసేవ" అనే పదానికి నిలువెత్తు నిదర్శనం మైత్రి ఫౌండేషన్ సేవలని అన్నారు. ( గత ఏడాది వరదల సమయంలో తోట్లవల్లూరు విజయవాడలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆదర్శప్రాయం అని అన్నారు. తల్లి తండ్రి లేని పిల్లలకు చదువు అందించడంలో మైత్రి ఫౌండేషన్ సహకారం మరో లేనిదని అన్నారు. స్టార్ కాలేజీల డైరెక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ఉత్తమ సేవా సంస్థగా మైత్రి ఫౌండేషన్ సేవలు అందించిందని ప్రతి విద్యార్థిలో లీడర్ షిప్ లక్షణాలు విద్యార్థుల దశ నుండే పెంచుకోవాలని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ మాట్లాడుతూ పేదవారి సహాయ సహకారాల కోసం ఏర్పాటు చేసిన మైత్రి ఫౌండేషన్ మూడు సంవత్సరాలలో 629 కార్యక్రమాలు చేయటం ఇతర స్వచ్ఛమైన సంస్థలకు ఆదర్శప్రాయం అని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక స్తోమతబట్టి సమాజంలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, సహాయం అందించడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని అన్నారు. పొతేపల్లి మాతృశ్రీ సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ మైత్రి ఫౌండేషన్ సభ్యులు విశాలమైన హృదయంతో అపాత్ర దానం కాకుండా అర్హులైన వారిని ఎంచుకుని సహాయం అందించడం వలన అనేకమంది విద్యార్థులు చదువుకోవటం జరిగిందని తెలియజేశారు. మైత్రి ఫౌండేషన్ సేవా కార్యక్రమాల నిమిత్తం స్టార్ కాలేజీల డైరెక్టర్ శ్రీరామ్ 25 వేల రూపాయలు, మాతృశ్రీ సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జునరావు 20 వేల రూపాయలను అందజేశారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ రాబోయే క్రిస్మస్ పండుగకు 15 వేల రూపాయలతో విద్యార్థులకు నూతన వస్త్రాలు అందిస్తానని ప్రకటించారు. మైత్రి ఫౌండేషన్ తరపున మచిలీపట్నంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూలు ఫస్ట్ వచ్చిన 12 మంది విద్యార్థులకు 2,500 రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ అందించి సన్మానించారు. 60 వేల రూపాయలు ఖరీదు చేసే నోటు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఏ ఆర్ కే వరప్రసాద్, కార్యదర్శి డి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి దీప్తి అవనిగడ్డ ఫైర్ ఆఫీసర్ సుధాకర్, ఇతర మైత్రి ఫౌండేషన్ సభ్యులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - టిడిపి శ్రేణులు







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, జూన్, 28:**

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు పెడన పట్టణంలో విఙ్ణేశ్వర ప్రార్థన మందిరంలో 2,3, వార్డుల సంస్థాగత ఎన్నికల సమావేశం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకడు సునీల్ కుమార్, పట్టణ పరిశీలకులు మురళి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రెండు వార్డుల నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని దుస్సళావతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ నుండి రాష్ట్ర కళింగ సాధికారిక సమితి సభ్యులు దిలీప్, కూటమి నాయకులు జల్లూరి రాధాకృష్ణ గుప్తా, వార్డు ఇన్చార్జ్ కమ్మగంటి వెంకటేశ్వర రావు, యర్రా. నాగరాజు, పరసా. జితేంద్ర, కుర్షిద్ బేగం, పులి. రవీంద్రనాథ్, వెలిగట్ల ప్రసాద్, బూసం. ఆగస్థయ్య, పిచ్చుక విజయ్, నల్ల సాయిబాబు, సింగరాజు ప్రకాష్ రావు, యర్రా. సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ దళితులకు క్షమాపణ చెప్పాలి - దోవా డిమాండ్

**లోకేష్ దగ్గుబాటి చెంచురామయ్య మీకు ఆదర్శనీయుడా.. దోవా గోవర్ధన్**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,28**

1985 జులై 17 న కారంచేడులో 6 మంది మాదిగల ప్రాణాలు తీసి ముగ్గురు మహిళలను చెరిచి, పదుల సంక్యలో మాదిగలను తీవ్ర రక్త గాయాలు చేసి నాటినుండి నేటికి రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ వ్యాప్తంగా నరరూప రాక్షసుడిగా పేరు గడించిన వ్యక్తి దగ్గుబాటి చెచురామయ్య అని ఆయన విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఒక విద్యాలయంలో ఆవిష్కరణ చేసి రాష్ట్ర ప్రజలకు దళితులకు మీ ఆదర్శాలను చెప్పకనే చెబుతున్నారా అని కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోవా గోవర్ధన్ ప్రశ్నించారు. రాజ్యాంగ పదవుల్లో కొనసాగుతూ ఇలాంటి పనులు చెయ్యొచ్చా. మీ ప్రభుత్వం దళితులకు ఇచ్చే గౌరవం ఇదేనా.. దళితులను ఊచకోత కోసిన వాళ్ళను విగ్రాహాల్లో గౌరవించడం మీకు ఎంతవరకు సమంజసమో చెప్పాలి అన్నారు. కారంచేడు ఘటన దేశాన్ని ఉలిక్కి పడేలా చేసిందని దాని పరియావసానం ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989 యాక్ట్ దేశమంతా అమల్లోకి వచ్చిందని తెలియదా అంటు నిలదీశారు, అలాంటి వారిని గౌరవించడం సమాజానికి ఏం సందేశం అవుతుందో ఆలోచిచారా అని ప్రశ్నించారు, ఈరోజు కి కారంచేడు ఘటనను ఓ భయానక క్రీడగా ప్రజలు మరచిపోలేదని అలాంటి వారిని కీర్తించే ఈ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, అందువల్ల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి దళిత జాతికి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి పల్నాడు జిల్లాలో ప్రత్యేక చర్యలు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 28**

పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా రెవెన్యూ అధికారి మురళి సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగో శనివారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 20 దరఖాస్తులు అందాయి అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతు జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకంగా చోరవ తీసుకోని ప్రతి నెల నాలుగవ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం ప్రజలు ఉపయోగించుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత నైపుణ్యం పెంచుకొని జాతీయ స్థాయికి ఎదగాలి

**నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆకాంక్ష**

**తీర ప్రాంతాల గ్రామాల నుండి క్రీడాకారులు జాతీయ స్థాయికి చేరుకోవాలి : చిలకలపూడి పాపారావు**

**పాలకాయతిప్ప ప్రీమియర్ లీగ్ విజేత హంసలదీవి**

**మొదటి బహుమతి రూ.15వేలు అందించిన చైర్మన్ చిలకలపూడి పాపారావు**



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 28**

యువత నైపుణ్యం పెంచుకొని జాతీయ స్థాయికి ఎదగాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. శనివారం కోడూరు మండల పరిధిలోని పాలకాయ తిప్ప సముద్ర తీరాన అటవీ శాఖ సహకారంతో గత 20 రోజుల నుండి పాలకాయతిప్ప ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. శనివారం హంసలదీవి-పాలకాయతిప్ప జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్లో హంసలదీవి టీమ్ విజేతగా నిలిచింది. రెండో బహుమతి రూ.పది వేలు, మూడో బహుమతి రూ.ఏడు వేలు అందచేశారు. విజేత జట్టుకు ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మొదటి బహుమతి రూ.15వేలు, రన్నర్ పాలకాయతిప్ప జట్టుకు సిహెచ్ బాలయ్య రూ.పది వేలు, మూడో స్థానం పొందిన సాలెంపాలెం జట్టుకు సిహెచ్.ఆంజనేయులు రూ.ఏడు వేలు అందించారు. విజేతలకు మండలి వెంకట్రామ్, చిలకలపూడి పాపారావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాల నుండి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని చిలకలపూడి పాపారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, అంద్రాజు శ్రీనివాసరావు, చిలకలపూడి నారాయణ రావు, పూతబోయిన కరుణ కుమార్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, రెడ్రౌతు కృష్ణబాబు, కూరాకుల చంద్రశేఖర్, కొక్కిలిగడ్డ సముద్రాలు, టీసీ ఇజ్జినేని శివాజీ, చంద్రయ్య, చెన్ను వెంకటేశ్వరరావు, చెన్ను అర్జునరావు, కొక్కిలిగడ్డ తానేష్, చెన్ను నాగ పోతురాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పూర్తి పారదర్శకంగా మహిళా పోలీసుల బదిలీల ప్రక్రియ - జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు.









**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 28:**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల అనుగుణంగా పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి మహిళా పోలీసుల యొక్క బదిలీ ప్రక్రియ జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధరరావు, ఐపీఎస్. అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఈరోజు ఎన్టీఆర్ జిల్లా మరియు ఏలూరు జిల్లాలకు చెందిన మహిళా పోలీసుల యొక్క బదిలీ ప్రక్రియ జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల పిజిఆర్స్ సమావేశ మందిరం నందు నిర్వహించడం జరిగింది. ఈ బదిలీలలో ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించి వారు కోరుకున్న ప్రదేశాలకు బదిలీ చేసేలా చర్యలు చేపట్టారు. ఈరోజు మొత్తం 530 మంది మహిళా పోలీసులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్పి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆదేశాల మేరకే మహిళా పోలీసుల యొక్క బదిలీ ప్రక్రియ నిర్వహించడం జరుగిందని ఇది పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు నిర్వహించిన బదిలీల్లో మ్యూచువల్ ట్రాన్స్ఫర్, స్పౌస్ కోట, దివ్యాంగులకోట, మరియు ఆరోగ్య సమస్యల ప్రాతిపదికన బదిలీలు చేపట్టడం జరిగింది. బదిలీలు కోరుకునేవారు తమ స్వగ్రామం, వార్డు ఉండే సచివాలయం మినహా ఇతర సచివాలయాలు కోరుకోవాలని, ఖాళీల వారీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను డిస్ప్లే నందు ఉంచగా వాటిలో మీరు ఎన్నుకున్న ఆప్షన్ల ఆధారంగా బదిలీలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆకతాయిల ఆటలకు అడ్డుకట్ట వేస్తున్న పట్టణ ఎస్సై విజయ్ కుమార్

**విద్యార్థిని, బాలికల పట్ల ఎవరైన పోకిరిలు అసభ్యంగా ప్రవర్తిస్తే మాకు తెలియజేయండి**

**ఉమెన్ ఎస్సై చంద్రావతి**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 28**

పాఠశాల కళాశాల వద్ద ప్రత్యేక డ్రైవ్ రాష్ డ్రైవింగ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపరాదు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పర్యవేక్షణలో శనివారం సూర్యలంక రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బాపట్ల పట్టణ ఎస్సై విజయ్ కుమార్, ఉమెన్స్ ఎస్సై చంద్రావతి ఆకతాయిలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు బాపట్ల పట్టణంలో యువకులు ద్విచక్ర వాహనాలపై రాష్ డ్రైవింగ్ చేస్తున్న వారిపై నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై జరిమాన విధించారు ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో యువకులు రాష్ డ్రైవింగ్ చేసిన సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన కళాశాల వద్ద పాఠశాల వద్ద ఎవరైనా విద్యార్థినిలను, బాలికలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ సూచించారు ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని వాహనదారులకు సూచించారు ఈ సందర్భంగా పట్టణ ఉమెన్స్ చంద్రావతి మాట్లాడుతూ ఉమెన్ ఎస్సై చంద్రావతి పాఠశాల,కళాశాల విద్యార్థినీలను కలిసి ప్రత్యేకంగా వారి సమస్యలేమన్నా ఉన్నాయా లేదా అని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఆకతాయిల పట్ల ఏమైనా పాఠశాల నుండి ఇంటికి వెళ్లేటప్పుడు మార్గమధ్యలో ఎవరైనా ఆకతాయిలు వేధిస్తున్నట్లు ఉన్న మాకు తెలియజేయాలని పట్టణ ఎస్ఐ చంద్రావతి విద్యార్థినిలకు సూచించారు.